క్లుప్తంగా

రేపు విద్యుత్‌కు అంతరాయం

దౌల్తాబాద్(దుబ్బాక): దౌల్తాబాద్ మండలంలోని సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం దౌల్తాబాద్, గొడుగుపల్లి, ఎండీ షాపూర్; 33–11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలు దౌల్తాబాద్, శేరిపల్లి బందారం, నర్సంపేట్, దీపాయంపల్లి, లింగరాజ్ పల్లి, లింగాయపల్లి తండా, గొడుగుపల్లి, కోనాపూర్, ఇందూప్రియాల్, ఎండీ షాపూర్ గ్రామాలకు 33కేవీ దౌల్తాబాద్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 7 గంటల నుంచి 11వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు సహకరించాలని మండల విద్యుత్‌శాఖ ఏఈ వాసుదేవరావు తెలిపారు.

పేదలకు భరోసా


చెక్కును అందజేసున్న నాయకులు

దుబ్బాకటౌన్: పేదకు సీఎం సహాయనిధి పథకం ఎంతో భరోసా నిస్తోందని మంతూర్ మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని మంతూర్ గ్రామానికి చెందిన సామల చంద్రయ్యకు రూ.14,400, కుమ్మరి మణెమ్మకు రూ.38వేలు, దండు ఉమారాణికి రూ.12,500 ల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశామన్నారు. కార్యక్రమంలో సంతోష్, రవీందర్, చంద్రం, షాదుల్, స్వామి, నర్సయ్య తదితరులున్నారు.

పీసీసీ అధ్యక్షుడికి సన్మానం


పీసీసీ అధ్యక్షుడిని సన్మానిస్తున్న రాజు

చిన్నకోదూరు(సిద్దిపేట): పీసీసీ నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు పల్లె రాజు శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేక చొరవ చూపి, పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని వివరించినట్లు తెలిపారు. అందుకు తన సహకారం ఉంటుందని చెప్పినట్టు పేర్కొన్నారు.

అభయ యాప్‌తో మహిళలకు రక్షణ


అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రాజుగౌడ్

కొమురవెల్లి(సిద్దిపేట): తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన అభయ యాప్ మహిళల రక్షణకు తోడ్పడుతుందని ఎస్‌ఐ రాజుగౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆటో యూనియన్ వద్ద ఆటో డ్రైవర్లకు అభయ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రూ.300 చెల్లిస్తే యాప్ స్టిక్కర్‌తో పాటు డ్రైవర్‌కు లక్షరూపాయల ఇన్సూరెన్సు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. అభయ యాప్‌లో ఆటో డ్రైవర్ పూర్తి వివరాలు నమోదు చేస్తారని, జీపీఆర్ఎస్ సిస్టంద్వారా పోలీస్ కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేస్తారని చెప్పారు. మహిళలకు డ్రైవర్‌పై అనుమానం వస్తే వెంటనే యాప్‌ను తమ ఫోన్‌తో స్కాన్‌చేస్తే వెంటనే పోలీసులు వచ్చి వారిని రక్షిస్తారని తెలిపారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా వెంకట్రామ్‌రెడ్డి


ప్రతిజ్ఞ చేస్తున్న కమిటీ సభ్యులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): పీఆర్టీయూ మండలాధ్యక్షుడిగా మూడోసారి వెంకట్రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జగదేవ్‌పూర్‌లో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకట్రామ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొద్దునాయక్, ఉపాధ్యక్షులుగా భగవాన్‌రెడ్డి, అనురాధ, కార్యదర్శిగా రంజిత్ కుమార్, విజయలక్ష్మి, గోపిక, అసోసియేట్ అధ్యక్షుడిగా నగేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, జైపాల్‌రెడ్డి, ఉదయ్ భాస్కర్‌రెడ్డి, రఘురాములు, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

హుస్నాబాద్‌రూరల్: మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి నాగరాజు శనివారం పరిశీలించారు. పొట్లపల్లిలో పత్తి, వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించి నష్టం విలువను నమోదు చేసుకున్నారు. నష్టపోయిన రైతుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఏఓ తెలిపారు.

ఆరోగ్య సేవలు అందేదెప్పుడు?

- ప్రారంభించక ముందే శిథిలావస్థకు
- అసంపూర్తిగా ఆరోగ్య ఉప కేంద్రం
- ఆవరణంతా పెరిగిన పిచ్చి మొక్కలు
- పట్టించుకోని అధికారులు


ఆరోగ్య ఉప కేంద్రం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు

చిన్నకోదూరు(సిద్దిపేట): చిన్నకోదూరు మండల కేంద్రంలో రూ.18లక్షలు వెచ్చించి ఆరోగ్య ఉప కేంద్రం భవనం నిర్మాణ పనులు చేపట్టారు. యేడాది పూర్తయ్యాక 90శాతం పనులు పూర్తిచేశారు. అయితే మిగతా పనులకు సరిపడా నిధులు లేక నిలిపి వేశారు. దీంతో భవనం ప్రారంభం కాకముందే ఆవరణంతా పిచ్చి మొక్కలు, పొదలతో నిండిపోయింది. పర్యవేక్షణ లేక పోవడంతో శిథిల భవనంలా మారింది.

ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

భవన నిర్మాణ పనులు పూర్తికాకముందే పాత సబ్‌సెంటర్ భవనాన్ని కూల్చి వేశారు. ఐదు నెలలపాటు అద్దె భవనంలోను, ఆ తర్వాత స్థానిక పంచాయతీ కార్యాలయంలోనుసేవలను కొనసాగిస్తున్నారు. దీంతో పంచాయతీ పనులకు వచ్చే ప్రజలు, వైద్యం కోసం వచ్చే రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

అధికారులు స్పందించాలి

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆరోగ్య ఉప కేంద్ర భవనం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ రాజ్ ఏఈ బ్రహ్మంను వివరణ కోరగా భవనం నిర్మాణ పనులు 90శాతం పూర్తయ్యాయని, సుమారు రూ.2లక్షల నిధులు ఇంకా అవసరమని చెప్పారు. నిధులు కొరతవల్లే చిన్న చిన్న పనులు నిలిచిపోయాయని తెలిపారు.

> **వైద్య సేవలకు ఇబ్బంది...**
>
> నూతన ఆరోగ్య ఉప కేంద్ర భవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. గర్భిణులు, బాలింతలు, రోగులు పంచాయతీ కార్యాలయానికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి నూతన భవన నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించి వైద్య సేవలు అందించాలి.
>
> – రాజు, చిన్నకోదూరు

చరిత్రను వక్రీకరిస్తే ఊరుకోం

- సీపీఐ జిల్లా కార్యదర్శి పవన్


నివాళులర్పిస్తున్న నేతలు

అక్కన్నపేట(హుస్నాబాద్): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన సాయుధ రైతాంగ పోరాటం అని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాలలో భాగంగా అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో సాయుధ పోరాట అమరుల స్తూపాలకు, విగ్రహాలకు పూలమాలలువేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలన నుంచి భారతదేశానికి ఆగస్టు15, 1947న స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కొన్ని పార్టీలు ఈ చరిత్రను వక్రీకరిస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, సత్యనారాయణ, జనార్దన్, వనేష్, శ్రీనివాస్, సుదర్శన్ చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మృతి శ్రామికవర్గానికి తీరనిలోటు


కొమురవెల్లి(సిద్దిపేట): ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కొమురవెల్లి(సిద్దిపేట)/హుస్నాబాద్/జగదేవ్‌పూర్(గజ్వేల్)/మర్కూక్(గజ్వేల్), గజ్వేల్‌రూరల్, మద్దూరు(హుస్నాబాద్): సీతారాం ఏచూరి మరణం శ్రామిక వర్గాలకు, అణగారిన కులాలకు తీరనిలోటు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఏచూరి సంస్మరణ సభను మండలంలోని మర్రిముచ్చాల సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయకుడు నక్క యాదవరెడ్డి ఏచూరి చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, సురేందర్, దుర్గయ్య, సత్తయ్య, బూరుగు సత్తయ్య, శ్రీనివాస్, యాదయ్య, దేవేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి మరణం పేద ప్రజలకు తీరనిలోటు అని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, సుద్దాల చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఏచూరి జీవితమంతా పేద ప్రజల కోసమే పోరాటం చేశారని, ఆయన లాంటి నాయకులను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. జగదేవ్‌పూర్ మండలంలోని మునిగడపలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య పాల్గొని ఏచూరి చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, దుర్గయ్య, యాదగిరి, కనకయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు. మర్కూక్‌లో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్, దాసు, పరశురాములు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. గజ్వేల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలీఅహ్మద్, రాష్ట్ర నాయకుడు సత్యనారాయణ తదితరులు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రంగారెడ్డి, వెంకటచారి, రాజు, స్వామి, వెంకటేష్, నర్సింహులు, ఆంజనేయులు, మహేందర్, యూటీఎఫ్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, ఆవాజ్ తదితరులు పాల్గొన్నారు. మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ గార్డెన్‌లో నిర్వహించిన సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి తదితరులు ఆయన చిత్రపటం వద్ద నివాళుర్పించారు. మల్లారెడ్డి, ఎల్లయ్య, రమేష్, నర్సయ్య, రాజయ్య, పరశురాములు, యాదగిరి పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ డీఈఈకి ప్రశంసలు


మహేశ్‌ను సన్మానిస్తున్న మంత్రి సీతక్క

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ పంచాయతీరాజ్ డివిజనల్ డీప్యూటీ ఈఈ టి.మహేశ్ ఇటీవల పదోన్నతి పొందిడంతో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క ప్రశంసించారు. శనివారం హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ ఇంజనీర్ల సమావేశం జరిగింది. ఇందులో ప్రతిభగల ఇంజనీర్లను మంత్రి సన్మానించి అభినందించారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణలను పాటించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని మంత్రి సూచించినట్లు డీఈఈ మహేశ్ తెలిపారు. మంత్రి ప్రశంసలతో మాజీ ప్రజా ప్రతినిధులు, పీఆర్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గాలయ్య



దుబ్బాక: పట్టణంలో పద్మశాలి సమాజం నూతన కార్యవర్గం ఎన్నికలు శనివారం రసవత్తరంగా జరిగాయి. వారం రోజులుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 7నుంచి మధ్యాహ్నం 2వరకు పోలింగ్ జరిగింది. 900 మందికి పైగా పద్మశాలీలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అధ్యక్షుడుగా జిందం గాలయ్య, ఉపాధ్యక్షుడుగా ఎల్లప్ప, కార్యదర్శిగా రమేష్, సహాయ కార్యదర్శిగా అర్జున్, కోశాధికారిగా గురుచరణ్ గెలుపొందారు. నూతన కార్యవర్గాన్ని పద్మశాలి సమాజం నాయకులు ఘనంగా సన్మానించారు.

క్రీడాపోటీలకు రూ.1.20లక్షల విరాళం


విరాళం అందజేస్తున్న రజనీకాంత్‌రెడ్డి

దుబ్బాక: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థుల కోసం ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్న స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ క్రీడాపోటీలకుగాను కేఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి రూ.1.20 లక్షల విరాళం అందించారు. శనివారం దుబ్బాకలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాసుకు ఆయన ఈ నగదును అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సాయం అందించాలని కోరడంతో వెంటనే స్పందించడం సంతోషకరమన్నారు. క్రీడాపోటీల నిర్వహణలో భాగంగా భోజనాలు, క్రీడా సామగ్రి, బహుమతులు, ఇతర సదుపాయాలకు రూ.1.20 లక్షలు అవసరం ఉంటుందని తెలపడంతో వెంటనే స్పందించి అందించడంపై రజనీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక


కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన హరికృష్ణ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని శనివారం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసినట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తెలిపారు. ఎంపీకి పుష్పగుచ్ఛం అందించి సన్మానించినట్లు పేర్కొన్నారు. అసెంబ్లీ పరిధిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్టు తెలిపారు.

చిన్నారులను ఆదుకోవడమే లక్ష్యం

- సద్గురు మధుసూదనసాయి



సర్టిఫికెట్‌ను అందజేస్తున్న మధుసూదనసాయి

కొండపాక(గజ్వేల్): గుండె సంబంధిత వ్యాధుల నుంచి పేదల చిన్నారులను ఆదుకోవాలనే సంకల్పంతోనే సంజీవని ఆసుపత్రిని ఏర్పాటు చేశామని సత్యసాయి ట్రస్టు సద్గురు మధుసూదనసాయి పేర్కొన్నారు. కొండపాకలోని ఆనంద నిలయం ప్రక్కన సత్యసాయి సంజీవని శస్త్ర చికిత్స ఆస్పత్రిని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె శస్త్ర చికిత్సలకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో చాలా మంది పేదల చిన్నారులు చనిపోతున్నారని, అలా జరగకుండా చూసేందుకు సత్యసాయిబాబా సంకల్పంతో వివిధ దేశాల్లో పలుచోట్ల ఉచితంగా శస్త్రచికిత్సల ఆసుపత్రులను ఏర్పాటు చేశారని చెప్పారు. అలాగు పేద విద్యార్థులు విద్యకు దూరం కాకుండా చూసేందుకు ఉచిత విద్యాలయాలు నెలకొల్పామని చెప్పారు. అలాగు విద్యార్థులకు పౌష్టికాహార లోపం రాకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఉదయం పూట రాగిజావను అందజేస్తున్నట్టు చెప్పారు. మరిన్ని ఆసుపత్రులను ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నామని చెప్పారు. మాజీ ప్రభుత్వ సలహాదారుడు కేవీ రమణచారి మాట్లాడుతూ ఇతరుల బాధలకు చలించే మనస్తత్వం ఉండడం ముఖ్యమన్నారు. అంతకు ముందు ముగ్గురు పిల్లలకు వివిధ చోట్ల గుండె శస్త్ర చికిత్సలు చేయగా అవి విజయవంతం కావడంతో సత్యసాయి ట్రస్టు తరపున మధుసూదనసాయి ఆ తల్లిదండ్రులకు సర్టిఫికెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, పీసీసీ నాయకుడు అనంతుల శ్యాం మోహన్, ఉదయ్ ఫిలాని, రాంప్రసాద్, టీవీఆర్ మోహన్‌రెడ్డి, రవి వడ్లపూడి తదితరులు పాల్గొన్నారు.


హరీశ్‌కు చిత్రపటాన్ని అందజేస్తున్న దంపతులు

అభిమాన అల్లిక చిత్రం

సిద్దిపేటకు చెందిన ప్రవీణ్, రాధ దంపతులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుపైన ఉన్న తమ అభిమానాన్ని ఆయన చిత్రపటాన్ని రూపొందించడం ద్వారా వ్యక్తం చేశారు. దారం అల్లికలతో 15రోజుల పాటు కష్టపడి హరీశ్‌రావు బొమ్మను రూపొందించారు. దానిని క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయనకు అందజేశారు. వారిని ఎమ్మెల్యే హరీశ్‌రావు అభినందించారు. – సిద్దిపేటజోన్

గణనాథునికి ఘనంగా పూజలు

వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా అన్ని మండపాల వద్ద గణనాథుడికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం వివిధ మండపాల వద్ద ప్రతిష్ఠించిన బొజ్జగణపయ్యకు పలువురు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయా వార్డుల్లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మండలాల్లో శనివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొన్ని మండపాల వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. సిద్దిపేట ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రాజనర్స్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరాం, పార్టీ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.


చేర్యాల(సిద్దిపేట): అన్నదానంలో మాజీ ఎమ్మెల్యే


వర్గల్(గజ్వేల్): మహిళలకు ముగ్గుల పోటీలు


సిద్దిపేటజోన్: 24వవార్డు వినాయక మండపంలో మాజీ మంత్రి హరీశ్‌రావు


హుస్నాబాద్: కుంకుమ పూజల్లో ..


దుబ్బాక: కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు


హుస్నాబాద్: దేవుడి సన్నిధిలో యోగాసనాలు


దుబ్బాకరూరల్: ఉయ్యాలలో వినాయకుడు

సంక్షిప్త వార్తలు

◆ కురుమలకు తీరనిలోటు

బెజ్జంకి(సిద్దిపేట): మీస భీరయ్య మృతి కురుమలకు తీరనిలోటని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు జితేందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కులసంఘ అభివృద్ధితోపాటు రాజకీయ ప్రాధాన్యం తేవడంలో ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు.

◆ టీపీటీఎఫ్ నూతన కార్యవర్గం



నంగునూరు(సిద్దిపేట): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నంగునూరు మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పొన్నమల హరికిషన్, ప్రధాన కార్యదర్శిగా నాగయ్య, ఉపాధ్యక్షులుగా వెంకట్, రామకృష్ణ, విజయరాణి, కార్యదర్శులుగా మధుసూదన్, సరోజ, అంబిక, గణపతి, జిల్లా కౌన్సిలర్లుగా రవి, రాజు, రాజిరెడ్డి, తిరుపతి, సుశీల, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా మహబూబ్‌అలి ఎన్నికయ్యారు.

◆ 100 మందికి వైద్య పరీక్షలు

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గుగ్గిల్లలో 100 మందికి ఉచిత మధుమేహ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ అధ్యక్షుడు శంకరాచారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంతోని రైతులకు ఉచిత వైద్య పరీక్షలు అందించడానికే ఈ శిబిరం నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

◆ విద్యార్థులు చక్కగా చదవాలి

నంగునూరు(సిద్దిపేట): విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు పేరు తేవాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ కె.అనిల్, ప్రిన్సిపాల్ కిషన్ అన్నారు. ఫ్రెషర్స్‌డే పురస్కరించుకొని శనివారం నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనియన్ బ్యాంక్ తరఫున వాలీబాల్, క్రికెట్ కిట్లు, షటిల్ బ్యాట్లు, చెస్‌బోర్డు అందజేశారు.

◆ నిరాడంబర వ్యక్తి జాన్ వెస్లీ

సిద్దిపేటజోన్: కవిగా, ఉపాధ్యాయుడిగా నిరాడంబర వక్తిత్వం ఉన్న జాన్‌వెస్లీ మరణం సాహిత్య లోకానికి తీరని లోటు అని ప్రముఖ కవి, నందిని సిద్దారెడ్డి అన్నారు. శనివారం విపంచి ఆడిటోరియంలో జాన్ వెస్లీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధం గురించి వక్తలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు రంగాచారి, నర్సింహులు, యాదగిరి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

◆ గుంతలు పూడ్చిన యువకులు

తొగుట(దుబ్బాక): మండల కేంద్రానికి చెందిన యువకులు రోడ్డుపై ఏర్పడిన గుంతలను శనివారం పూడ్చివేసి ఆదర్శంగా నిలిచారు. స్థానిక శ్రీపెద్దమ్మ దేవాలయం సమీపంలో గజ్వేల్–తొగుట రోడ్డు పైన ఇటీవల కురిసిన వర్షానికి గుంతలు ఏర్పడ్డాయి. చీకటి సమయంలో వాహనదారులకు గుంతలు కనిపించక ప్రమాదాల బారినపడుతున్నారు. దీంతో తొగుటకు చెందిన లెంకల బాలయ్య, రేపాక విష్ణు, ప్రభాకర్ కలిసి గుంతల్లో కంకర, మట్టిని నింపారు. దీంతో వారిని గ్రామస్థులు అభినందించారు.



◆ తప్పుదోవ పట్టించేందుకే..

గజ్వేల్‌రూరల్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అక్రమాలు, అవినీతి నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఫిరాయింపుల అంశాన్ని ఆ పార్టీ నాయకులు తెరపైకి తెస్తున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్ ఆరోపించారు. శనివారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇతర పార్టీలకు చెందిన 32మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నప్పుడు ఫిరాయింపులు ఎందుకు గుర్తుకు రాలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, అజ్జర్, గణేష్, బాలు, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ వర్గల్ క్షేత్రానికి కంప్యూటర్ బహూకరణ

వర్గల్(గజ్వేల్): వర్గల్ విద్యాసరస్వతి క్షేత్రానికి శనివారం స్థానిక బరోడా బ్యాంక్ శాఖ మేనేజర్ మౌనిక కంప్యూటర్‌ను బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సత్యనారాయణ, రంగయ్య గుప్త, వెంకట్‌రాంరెడ్డి, బాల్‌రెడ్డి, శశికాంత్ పాల్గొన్నారు.

◆ డీజేలు పెడితే కేసులు తప్పవు

కోహెడరూరల్(హుస్నాబాద్): వినాయక నిమజ్జనంలో డీజేలు పెడితే కేసులు నమోదు చేస్తామని హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య హెచ్చరించారు. మండలంలోని శనిగరం గ్రామంలో వినాయక మండపాల నిర్వాహకులతో శనివారం ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని సూచించారు.

◆ పార్టీ ఫిరాయింపులో బీఆర్ఎస్‌దే..

దౌల్తాబాద్ (దుబ్బాక): పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో బీఆర్ఎస్ పార్టీ మాస్టర్ డిగ్రీ సాధించిందని మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌ఏ కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరును చూసి సమాజం నివ్వెర పోయిందని ధ్వజమెత్తారు. సమావేశంలో స్వామి, స్వామి, శ్రీకాంత్, రాజు, స్వామి పాల్గొన్నారు.

◆ కాంగ్రెస్ కార్యకర్తకు పరామర్శ

తొగుట(దుబ్బాక): మండలంలోని వెంకట్రావుపేట కాంగ్రెస్ కార్యకర్త కన్నేష్‌ను కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి శనివారం పరామర్శించారు. శుక్రవారం రాత్రి గజ్వేల్ మండలం కొల్గూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్నేష్ తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.